# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 25 మే 2026


# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికోడదాం

**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి.**

**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్**





**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పారిశ్రామిక ప్రాంత లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగాగా హాజరైన జే చంద్రశేఖర్, ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను పెట్టుబడిదారుల కాళ్ల దగ్గర పెట్టిందని విమర్శించారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలు తప్ప కార్మికుల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చిందని అన్నారు.లేబర్ కోడ్స్ ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని కేద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట ఉరి తాళ్లుగా మారయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులపై పని భారం పెంచే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని, ఒకపక్క కార్మికులు హక్కుల కోసం పోరాడుతుంటే ప్రభుత్వాలు మాత్రం ఉక్కుపాదంతో అమిచివేస్తున్నాయని బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదమని పేర్కొన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబడ్ కోడ్స్ రాష్ట్రంలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు పెంచుతు జీఓ.ప్రకటించిందని, కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని వాపోయారు. కనీస వేతనాలు పెంచడమంటే ఉన్న వేతనాలను తగ్గించడమేనా, కనీస వేతనం లెక్కించాలంటే కార్మికుల కుటుంబ కనీస అవసరాలు పరిగణలోకి తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు స్వల్పంగా పెరిగి తగ్గాయని ప్రభుత్వం చెపుతున్నట్లు గణనియంగా పెరగలేదని తెలిపారు. కార్మిక సంఘాల కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను పరిగణలోకి ఎందుకు తీసుకోలేదని, సుప్రీం కోర్ట్ తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి, నూతన లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా పోరాడాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు అండగా ఉండాలని, సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవదానం, శ్రీనివాస్, మల్లారెడ్డి, భాషా, ఏఐటిసి నాయకులు స్వామి, నర్సింహులు, మహేష, సుంకిరెడ్డి పాల్గొన్నారు.

# ముని్సపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

**సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి జి శ్రీనివాసులు**

**జూన్ 5 వ తేదీన జరిగేచలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి ని జయప్రదం చేయాలని సిఐటియు పిలుపు**



కరపత్రాలు కార్మికులకు పంపిణీ చేస్తూ, ధర్నా కార్యక్రమం కు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు

**మల్కాజిగిరి, మే 24 (నినాదం) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన తార్నాక లోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే ధర్నాకు సంబంధించిన మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని, ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే కార్మిక కుటుంబం వీధిన పడే పరిస్థితి ఉందని, ప్రమాద బీమా ను 25 లక్షల రూపాయలు చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగము ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 15 లక్షల రూపాయలు, కార్మికులు చనిపోతే దహన సంస్కారాల కింద 30 వేల రూపాయలు చెల్లించాలని, ఇల్లు లేని ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయించాలని, సమయానికి జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి వెంకట్ మున్సిపల్ నాయకులు దశరథ్, కృష్ణ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు భారతీయ జనతా పార్టీ సంకల్ప యాత్ర 18వ రోజు

**బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సేల్ కో కన్వీనర్ రావుల శేషగిరి**





**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్ లో 18వ రోజు గడపగడపకు భారతీయ జనతా పార్టీ సంకల్ప యాత్రను గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బిజెపి రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి చేపట్టారు. ఈ కార్యక్రమంలో' భాగంగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి ఇంటినీ సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల ఆశీస్సులు, మోదీ పాలనపై ప్రజల నమ్మకం అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయి నాథ్ నేత, మురళి కృష్ణ, రావుల రాజు, రావుల రాజు, బాలాజీ లేఔట్ కమిటీ సభ్యులు అరుణ్ కృష్ణ, రాజ్ కుమార్, రామాచారి, పాండు స్వామి కృష్ణమోహన్, పి శ్రీనివాసరావు, దామోదర్, సరోజినీ, భాస్కర్ ,జగదీష్ గురు స్వామి, తిరుపతి, ధలరాజ్, రమేష్ బాబు, మంజునాథ్ ,అప్పయ్య, కార్తీక్, కోటిరెడ్డి ,గురువయ్య, రాజీవ్, వరాల మహేష్ ,సందీప్, సాయికిరణ్, యాదిరెడ్డి, శ్రీనివాసరావు, అఖిల్ సాయి, చోలేశ్వర్ తదితర నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తోట లక్ష్మీ కాంత్ రెడ్డి**

**అల్వాల్, మే 24( నినాదం) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి. మచ్చ బొల్లారం డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశము మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన మల్కాజిగిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ప్రభుత్వం కార్యక్రమాలను ప్రతి ఇంటికి ప్రజలలోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలంటూ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులకు అభినందిస్తూ పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి, కేబుల్ శేఖర్, సురేందర్ రెడ్డి, మహమ్మద్ గౌస్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొండయ్య, నవీన్, కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బబ్లు, దేవేందర్, సూర్య కిరణ్, మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఈ నెలాఖరులోగా వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి బ్యూరో , మే 24 ( నినాదం ):** జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు, ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహిం చనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ,జిల్లాలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని, వరి, మొక్కజొన్న కొనుగోళ్లను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ క్యాంపు కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ, సివిల్ సప్లై డీఎం జయశ్రీ, మెప్మా అధికారి రామాచారి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ ఆర్టీసీ మెదక్ రీజియన్ సంగారెడ్డిలో

# రీజియన్ వైస్ క్రీడాకారులకు పోటీలు

**ఉమ్మడి మెదక్ జిల్లా ఎనిమిది డిపోల నుండి 75 మంది మహిళా పురుష క్రీడాకారులు**

**రీజినల్ మేనేజర్ శ్రీ విజయ భాస్కర్ , సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్**



**సంగారెడ్డి బ్యూరో, మే 24 ( నినాదం ):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా టీజీఎస్ ఆర్టీసీ మెదక్ రీజియన్ సంగారెడ్డి లో రీజియన్ వైస్ క్రీడాకారుల కు పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎనిమిది డిపోల నుండి 75 మంది మహిళా మరియు పురుష క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. పోటీలలో ముఖ్యంగా మహిళలకు మరియు పురుషులకు కలిపి 100 మీటర్స్ రన్నింగ్ మరియు షటిల్ మరియు మహిళా ఉద్యోగులకు మ్యూజికల్ చైర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో షటిల్ పురుషుల విభాగంలో సంగారెడ్డి డిపో ప్రథమ స్థానం జహీరాబాద్ డిపో రెండో స్థానం గెల్చుకుంది, 100 మీటర్ల పరుగుపందెంలో మహిళా విభాగంలో గజ్వేల్ డిపో మొదటి స్థానం మెదక్ డిపో రెండో స్థానం గెల్చుకుంది. పురుషుల విభాగంలో నారాయణఖేడ్ ప్రథమ స్థానం గెల్చుకుంది. మ్యూజికల్ చైర్ లో మెదక్ డిపో మొదటి స్థానం గెల్చుకుంది. పోటీలో గెలుపొందిన అభ్యర్థులకు రీజినల్ మేనేజర్ శ్రీ విజయ భాస్కర్ నగదు పురస్కారంతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ =.వీ (రా)డిప్యూటీ =.వీ (వీ) మరియు సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ మరియు జహీరాబాద్ డిపో మేనేజర్ తో పాటు అత్యధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బిజెపి యువ నాయకుని జన్మదిన వేడుకలు



**అల్వాల్,మే24 (నినాదం) :** బిజెపి సీనియర్ యువ నాయకుడు సాయిసచిన్ బర్త్ డే సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. బిజెపి శ్రేణులు.కార్యకర్తలు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కార్తీక్ గౌడ్, సీనియర్ నాయకుడు మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ వర్మ, మల్లికార్జున గౌడ్, దండగుల వెంకటేష్, అనిల్ కుమార్ యాదవ్,మల్లికార్జున యాదవ్, లక్ష్మణ్, మోయిసుజాత,అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి అంతోని రవి, రామ్ సింగ్, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సర్ సవరణ కార్యక్రమం



**అల్వాల్, మే 24( నినాదం) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని194 భూదేవి నగర్ డివిజన్ భూదేవి నగర్ పార్కు వద్ద ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్) కార్యక్రమముచేపట్టారు. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటర్లుగా నమోదు కావడానికి అర్హత కలిగి ఉన్నారు ప్రతి ఒక్కరూ ఒక ప్రాంతంలో మాత్రమే ఓటు ఉండాలని దానిని సవరించుకొని ప్రభుత్వానికి సహకారాలు అందించాలని ఓటర్లనుకోరారు ఈ కార్యక్రమం డివిజన్ కాంగ్రెస్అధ్యక్షుడు మల్లెల శివ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబ్లాక్ అధ్యక్షుడు శేఖర్,మంద బాలకృష్ణ రెడ్డి,నిమ్మ అశోక్ రెడ్డి,కృష్ణగౌడ్,శివశంకర్,సుదర్శన్ రెడ్డి,భాస్కర్,రాజేందర్, లక్ష్మణరావు, సదానంద్,భ బిత, లక్ష్మి,జ్యోతి,సరోజ, లక్ష్మి, వాణి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షాం.. అపార నష్టం

**కొట్టుకుపోయిన ధాన్యం.. దిగ్భ్రాంతిలో అన్నధాతలు**



**కొడంగల్, మే 24(నినాదం) :** ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతులు రోడ్ల పై ఆరబోసుకున్న ధాన్యం కొట్టుకుపోయింది.కొడంగల్ మండలం లోని 163 జాతీయ రహదారిపై చిన్ననందిగామ గేటు, ఐనన్ పల్లి గేటు, ప్యాలమద్ది గేటు, నీటూర్ గేటు వద్ద రైతులు ధాన్యం ఆరబోసుకున్నారు. ఉన్న ట్టుండి సాయంత్రం పూట అకస్మాత్తుగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం రావడంతో ధాన్యం పూర్తిగా తడవడమే కాకుండా, వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. దీంతో ఆరుగాలం కష్టించి పండించిన పంటలు రేపో మాపో అమ్ముకుని అలసట తీర్చుకుందామ నుకుంటున్న సమయంలో, ఉపద్రవం సంభ వించినట్లు గా అకాల వర్షం ఇలాంటి నష్టాన్ని కలిగించడంతో తీవ్ర దిగ్భ్రాంతి లో అన్నధాతలు కంటనీరు కార్చుతున్నారు. నోటికాడికి వచ్చిన కూడు చేజారి నంతా పని అయింది. అకాల వర్షంతో ఇలాంటి నష్టం వాటిల్లినందుకు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు .

# రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

**కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిరీక్షించకుండా చర్యలు**

**అకాల వర్షాల మధ్య ధాన్యం కొనుగోళ్లపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం**

**నాగర్ కర్నూల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**




**నాగర్ కర్నూల్, మే24 (నినాదం) :** ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశానికి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, మరియు సంబంధిత శాఖల అధికారులతోకలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.
మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హేమంత కేశవ్ పాటీల్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కోసం 200 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసిందని చెప్పారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది, తాగునీరు, తార్పాలిన్లు, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న ధాన్యం తడిసినా రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని వివరించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద మే 25వ తేదీ నుంచి నిర్వహించనున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మహిళా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.